మంచినీటి ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

తాగునీటి సమస్యను అధిగమిస్తాం

సంగారెడ్డి, జూన్ 21 : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో శాశ్వత మంచినీటి సమస్యను దూరం చేసేందుకు సంపును నిర్మించామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఫసల్‌వాది గ్రామ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో 100కిలో లీటర్స్ కెపాసిటీ వాటర్ ట్యాంక్‌ను డీఎంఎఫ్‌టీ నిధులు రూ.15లక్షలతో నిర్మించారు. ఈ సంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలోనే సంపు నిర్మాణానికి నిధులు రూ.15లక్షలు మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం, జడ్పీటీసీ సునీత, నాయకులు బుచ్చిరెడ్డి, మనోహర్‌గౌడ్, రవితేజ, సంగన్న, గొల్లరాజు, సాయన్న, ఎంపీడీవో, ఏఈ, డబుల్ బెడ్ రూం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ధైర్యంగా ఉండాలి

కొండాపూర్, జూన్ 21 : బీఆర్ఎస్ నాయకులు మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ బీమా చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొండాపూర్ మండలంలోని మారెపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గత కొద్ది రోజుల క్రితం బుచ్చయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విఠల్, పీఏసీఎస్ చైర్మన్ రాజు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాణిక్ ప్రభు, నర్సింహులు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నల్లవల్లి, ఫ్యారానగర్ శివారులో డంపింగ్‌యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా రాస్తారోకో చేస్తున్న రైతులు

డంపింగ్ యార్డు ఏర్పాటుపై నిరసన

■ ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన అదనపు కలెక్టర్, ఆర్‌డీవో

■ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టిన రైతులు, యువకులు

గుమ్మడిదల, జూన్ 21 : మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాల పరిధిలోని ఫ్యారానగర్ శివారు అటవీ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టేందుకు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డీవో వసంతకుమారి, తహసీల్దార్ గంగాభవాని, హైదరాబాద్ జీహెచ్ఎంసీ అధికారి కోటేశ్వర్‌రావు, మండల రెవెన్యూ అధికారులు హాజరై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే వృక్షాలు, పర్యావరణం కలుషితం కావడంతో పాటు వ్యవసాయ భూములు పంటల సాగుకు పనికి రాకుండా పోతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ నల్లవల్లి, కొత్తపల్లి, ఫ్యారానగర్, గుమ్మడిదలతో పాటు పలు గ్రామాల రైతులు, యువకులు, బీఆర్ఎస్ నాయకులు, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, పుట్టనర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్‌లు కలిసి ధర్నా, రాస్తారోకో చేశారు. డంపింగ్‌యార్డును ఏర్పాటును కచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ హిమబిందు

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

మునిపల్లి, జూన్ 21 : ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని బుధేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు తెలిపారు. శుక్రవారం మండలంలోని బుధేరా చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల వైపే మొగ్గు చూపాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కవేలిలో మొక్కను నాటుతున్న జడ్పీటీసీ రాందాస్, ఎంపీడీవో భారతి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి.. సంరక్షించాలి

కోహీర్, జూన్ 21 : వాతావరణంలోని కాలుష్య శాతాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జడ్పీటీసీ రాందాస్ కోరారు. శుక్రవారం మండలంలోని కవేలి గ్రామ రహదారి పక్కన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఏపీవో సునందరావు, జేఈ అశోక్, కార్యదర్శి ప్రశాంత్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, టీఏలు దశరథ్, పావని, గని, ఎఫ్ఏ సంజీవ్, కవేలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హత్నూర సుందరమ్మతల్లి జాతర ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

హత్నూర, జూన్ 21 : మండల కేంద్రంలో జరుగుతున్న ఏరువాక పౌర్ణమి ఉత్సవాలకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సుందరమ్మతల్లి ఆలయం వద్ద బండ్ల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆవులరాజిరెడ్డి, ఆంజనేయులుగౌడ్, కరుణాకర్‌రెడ్డి, వీరస్వామిగౌడ్, కిష్టయ్య, అల్తాఫ్, నరేందర్, మధుసూదన్‌గౌడ్, సుజాతసత్యం పాల్గొన్నారు.

సార్ యాదిలో..

నివాళులర్పించిన మాజీమంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు

పటాన్‌చెరు, జూన్ 21 : పటాన్‌చెరు పట్టణంలో శుక్రవారం తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాణిక్‌రావు, మాజీఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి పాల్గొని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడానికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషిని కొనియాడారు. తెలంగాణ సాధనే తన జీవిత ధ్యేయంగా ఆయన ప్రయాణించిన తీరును గుర్తు చేసుకున్నారు. జయశంకర్ సార్ అడుగుజాడల్లో నడుస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, గూడెం మధుసూదన్‌రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆదర్శ్‌రెడ్డి, మెరాజ్‌ఖాన్, వంగరి అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు పాండు, రవీందర్, విజయ్‌కుమార్ నాయుకులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నాయకులు

నారాయణఖేడ్: పట్టణంలో జయశంకర్‌సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పటాన్‌చెరులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, గూడెం మహిపాల్‌రెడ్డి తదితర నాయకులు

జోహారు.. జయశంకర్ సార్

■ నివాళులర్పించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా పలువురు నేతలు శుక్రవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణనే శ్వాసించి మూడు తరాల ఉద్యమకారులకు ప్రేరణగా నిలిచిన మహా మనిషి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. యువత ఆయన అడుగు జాడల్లో నడువాలన్నారు.

– సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, జూన్ 21

రామచంద్రాపురం : జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ధరణి సమస్యలను వేగంగా పరిష్కరించాలి

అధికారులతో కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 21: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం చేకూరాలని సూచించారు. మండలాల వారీగా ఆయా మాడ్యూల్స్‌లో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులపై ఆరా తీశారు. తహసీల్దార్లు తమ లాగిన్‌లో ఏ ఒక్క ధరణి దరఖాస్తు పెండింగ్‌లో ఉండకుండా రెండు రోజుల్లో అన్నింటినీ పరిష్కరించాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధైర్యంగా పంటలు పండించుకోవాలి

మునిపల్లి, జూన్ 21 :రైతులు ధైర్యంగా పంటలు పండించుకోవాలని సంగారెడ్డి కోర్టు న్యాయ సేవల అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి బి.రమేశ్ తెలిపారు. శుక్రవారం మునిపల్లిలోని రైతు వేదికలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ ఏడీఏ సత్యనారాయణ, తహసీల్దార్, ఏవో తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి రమేశ్



తెల్లాపూర్‌లో మహనీయుల విగ్రహాల వద్ద మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఎంపీ రఘునందన్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మూడు ప్రధాన పార్టీల నేతలు

రాజకీయాలకు స్ఫూర్తి..

రామచంద్రాపురం, జూన్ 21 : ఎన్నికల సమయంలో వివిధ పార్టీలు, అభ్యర్థుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. వాటిని సీరియస్‌గా తీసుకొని ఎన్నికలు పూర్తయిన తర్వాత ఒకరిపై ఒకరు కక్ష సాధింపు లేదా గొడవలకు దిగకుండా నాయకులందరూ ప్రజల కోసం కలిసికట్టుగా ఉంటేనే ప్రజలందరికి మేలు జరుగుతుంది. సరిగ్గా అదే సీన్ తెల్లాపూర్‌లో కనిపించింది. తెల్లాపూర్‌లో మున్సిపల్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ, సావిత్రీబాయి, జ్యోతిరావుపూలే, అబ్దుల్‌కలామ్, మహాత్మాగాంధీ, అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రాం, కొమురంభీమ్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆ మహనీయుల విగ్రహాల వద్ద మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఎంపీ ఎన్నికలో ప్రత్యర్థులుగా పోటీ పడిన రఘునందన్‌రావు, నీలంమధు, ఎమ్మెల్యే ఎన్నికలో ప్రత్యర్థులుగా పోటీపడిన గూడెం మహిపాల్‌రెడ్డి, కాట శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు మూడు పార్టీలకు చెందిన నాయకులు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం ప్రత్యేకతను చాటుకుంది.

జిల్లాలో ఏరువాక వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామాల్లో రైతులు పశువులను అలంకరించారు. ఎద్దుల బండ్లతో ఊరేగింపు నిర్వహించారు.

రామోజీరావుకు జర్నలిస్టుల నివాళి



రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిన్నారం మండల జర్నలిస్టులు

జిన్నారం, జూన్ 21: అక్షర యోధుడు రామోజీరావుకు జిన్నారం మండల జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మండలంలోని కాజిపల్లి న్యూ జర్నలిస్ట్ కాలనీలో మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన చేసిన సేవ లను కొనియాడారు. కార్యక్రమం లో జర్నలిస్టులు సత్యనారాయణ, ఆనంద్ చారి, సాయికుమార్, శ్రీనివాస్, రమేష్, శ్రీధర్ చారి, మహేందర్ గౌడ్, సత్యం, శ్రీకాంత్, సురేశ్ పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి

అమీన్ పూర్, జూన్ 21: మున్సిపల్ పరిధిలో అభివృద్ధికి సహకరించాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావులు తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

నారాయణఖేడ్, జూన్ 21 : గ్రామ పంచాయతీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్ కోరారు. శుక్రవారం సంగారెడ్డిలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పంచాయతీలకు ఏడాది కాలంగా నిధులు లేకపోవడంతో పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేకపోతున్నామని తెలిపారు. ట్రాక్టర్ ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీల గౌరవ వేతనాలు అందజేసేలా చూడాలని కోరారు. ఈ మేరకు జడ్పీ చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించి, నిధుల విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జడ్పీటీసీ తెలిపారు.

తేమ ఉంటేనే విత్తనాలు వేయాలి

చింతల్‌ఘాట్‌లో పొలాన్ని పరిశీలిస్తున్న ఏవో నవీన్‌కుమార్, ఏఈవో వేదవతి

కోహీర్, జూన్ 21: భూమిలో తేమ ఉంటేనే విత్తనాలు వేయాలని మండల వ్యవసాయాధికారి నవీన్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని చింతల్‌ఘాట్‌లో రైతు మాణిక్‌రెడ్డి పొలాన్ని ఆయన సందర్శించారు. 10రోజుల క్రితం తన పొలంలో పత్తి విత్తనాలు వేశాడు. సరైన వర్షాలు కురియకపోవడంతో పత్తి విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో రైతు మళ్లీ పత్తి విత్తనాలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. విషయం తెలుసుకొన్న ఏవో రైతు పొలాన్ని సందర్శించి పొలంలో తేమ ఉన్నప్పుడే విత్తనాలు నాటాలని సూచించారు. ఆయన వెంట ఏఈవో వేదవతి ఉన్నారు.

శిథిలావస్థలో ఐటీఐ శిక్షణా కేంద్రం

శిథిలావస్థకు చేరిన ఐటీఐ శిక్షణా కేంద్రం భవనాన్ని పరిశీలిస్తున్న గ్రామస్తులు

హత్నూర, జూన్ 21 : మండల కేంద్రంలో కొన్నేండ్ల క్రితం నిర్మించిన ఐటీఐ శిక్షణా కేంద్రం భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో విద్యార్థులు భయం గుప్పిట్లో వృత్తి నైపుణ్య విద్యను అభ్యసించాల్సి వస్తుందని హత్నూర గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఐటీఐ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం స్పందించి భవనానికి మరమ్మతులు లేదా నూతన భవనం మంజూరుకు కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో దుర్గేశ్వర్‌రెడ్డి, నరేందర్, గుండరాములు, ఆంజనేయులు, ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అందోల్, జూన్ 21 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జోగిపేట ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్ సూచించారు. జోగిపేటలోని ఎస్ఆర్ఎం కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల స్వీకరణ–ర్యాగింగ్‌ల వలన కలిగి అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, ఎస్సై–2 మొగులయ్య, ఏఎస్సై అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

కల్హేర్, జూన్ 21 : పిల్లలు పుట్టడం లేదని అత్తింటి వేధింపులను భరించలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన కృష్ణాపూర్‌లో జరిగింది. ఎస్సై వెంకటేశం తెలిపిన వివరాలు.. కల్హేర్ మండలం కృష్ణాపూర్‌కు చెందిన ఎర్కల ప్రవీణ్‌తో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం అజామాబాద్‌కు చెందిన ఎర్కల సుమలత (23)తో ఐదేండ్ల క్రితం పెండ్లి జరిగింది. పిల్లలు పుట్టడం లేదని అత్త పోచమ్మ, బావ నర్సింహులు, తోడి కోడలు మంజులలు వేధింపులకు గురి చేశారు. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. అయిన గొడవలు పడడంతో ఈ నెల 16న పంచాయితీ నిర్వహించి గొడవలు పడొద్దని ఒప్పించారు. సుమలత 19న తల్లిగారింటి నుంచి అత్తగారింటి రావడంతో గొడవ జరగడంతో 20న ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకొంది. మృతురాలి తండ్రి నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పత్తి పంటల పరిశీలన

అందోల్, జూన్ 21 : మండల పరిధిలోని అక్సాన్‌పల్లితో పాటు పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంటలను శుక్రవారం ఏవో విజయరత్న పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. సామాజిజిక, రాజకీయ, నేతలతో పాటు వివిధ రంగాల ప్రముఖులు యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఆరోగ్యకమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ప్రస్తుత జీవన సరళిలో యోగ అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని, పలు రకాల రుగ్మతలను దూరం చేస్తుందని ప్రముఖులు తెలిపారు.

– సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, జూన్ 21

సంగారెడ్డి కలెక్టరేట్ : జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో యోగా చేస్తున్న పోలీసు సిబ్బంది

బొల్లారం: ఆదర్శ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

కోహీర్ : దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్ : వరంగల్ | రీజనల్ ఆఫీస్ : సంగారెడ్డి

వేలం అమ్మకం ప్రకటన (బంగారం)

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల, 29.06.2024న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు 29.06.2024న సా. 4.00 గం.ల లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి బిచ్చకణ మేరకు తదుపరి నోటీసు లేకుండా సంబంధిత శాఖల వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

క్ర. సం.	బంగారం రుణ ఖాతా సం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములలో	శాఖ పేరు
1	73202128805	బీరం శ్రీనివాస్ విజయ్ సారథి తండ్రి రామారావు, సి-54, ప్రకృతి నివాస్, అన్నారం, గుమ్మడిదల, సంగారెడ్డి, పిన్-502313	11.61	అన్నారం - 8178 M.No.9490157409
2	73210215143	యింబరి ఇందిర భర్త యాదయ్య, ఇం.నం. 2-34, సంజీవన్‌రావు పేట్, నారాయణఖేడ్, సంగారెడ్డి, పిన్-502286.	22.88	సంజీవన్‌రావు పేట్-8141 M.No.9490157389
3	73208112152	అంగోత్ చంగీబాయి భర్త శంకర్, ఇం.నం. 2-16, ర్యాలమడుగు TKT, నారాయణఖేడ్, సంగారెడ్డి, పిన్- 502286.	57.75	సంజీవన్‌రావు పేట్-8141 M.No.9490157389

తేది: 21.06.2024 | సం/- రీజనల్ మేనేజర్, APGVB, సంగారెడ్డి రీజయన్.